క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన సొసైటీ చైర్మన్



ఆత్మకూరు : పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌ రెడ్డి అమెరికా పర్యటనను ముగించుకొని వచ్చిన సందర్భంగా సొసైటీ చైర్మన్‌ ఏరుకొండ రవీందర్‌గౌడ్‌ ఆదివారం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో కాంగ్రెస్‌ నాయకులు కక్కెర్ల రాజు, పరికిరాల వాసు, రేవూరి రణధీర్‌రెడ్డి, మిర్యాలకుమార్‌, అలువాల రవి, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



ఆత్మకూరు : మండం కేంద్రంలో ఇటీవల బయ్య మల్లికాంబ అనారోగ్యంతో మృతి చెందగా ముదిరాజ్‌ ఎంప్లాయిస్‌ అండ్‌ ప్రొఫెషనల్స్‌ అసోసియేషన్‌ (మెపా) రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్‌ ముదిరాజ్‌ బాధితురాలి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. మల్లికాంబ కుమారులు గ్రామ మత్స్యశాఖ అధ్యక్షుడు బయ్య తిరుపతి, డైరెక్టర్‌ కుమారస్వామిలను ఓదార్చారు. ముదిరాజ్‌ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని దేవేందర్‌ హామీ ఇచ్చారు. ఆయన వెంట మెపా రాష్ట్ర కార్యదర్శి సింగారపు రామకృష్ణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతి, పైడి, దామెర అధ్యక్షుడు నరేష్‌, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం

పరకాల : పరకాల బస్టాండ్‌ నుంచి ఆర్టీసీ డిపో వరకు 11కేవీ ఫీడర్‌ పీఎంఐ విద్యుత్‌ లైన్‌ మరమ్మతులు చేయనున్న దృష్ట్యా సోమవారం విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఉంటుందని పరకాల ఏఈ జి.సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు జరిగే విద్యుత్‌ అంతరాయం ఉంటుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నడికూడ : మండలంలోని నడికూడ సబ్‌స్టేషన్‌ పరిధిలోని చౌటుపర్తి, ముస్త్యాలపల్లి గ్రామాల్లో సోమవారం మెయింటెనెన్స్‌లో భాగంగా ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్‌ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని ఏఈ కె.విశ్వప్రసాద్‌ ప్రకటనలో పేర్కొన్నారు.

'బాపు రావాలనీ.. తల్లడిల్లె' తెలంగాణ గీతం ఆవిష్కరణ



నడికూడ: మండలంలోని వరికోల్‌ గ్రామానికి చెందిన రామంచ సుమన్‌ బాపు రావాలనీ.. తల్లడిల్లె తెలంగాణ రాసిన గీతాన్ని వరంగల్‌ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. కాగా గానం పులుకుర్తి రాజేందర్‌, రామంచ రాజేందర్‌, సంగీతం మేకల భరత్‌. సుమన్‌కు పలువురు అభినందనలు తెలిపారు.

స్నేహ యూత్‌ అసోసియేషన్‌ ఎన్నిక



రాజు,అధ్యక్షుడు

వేలేరు : మండల కేంద్రంలోని స్నేహ యూత్‌ అసోసియేషన్‌ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా కో డూరి శ్రీకర్‌, ప్రధాన కా ర్యదర్శిగా కొయ్యడ రవీందర్‌, కార్యదర్శిగా కనకం సాంబరాజు, కోశాధికా రిగా మోతె రాజు, సలహాదారులు గూడురు శ్రీను, అశోక్‌, ప్రసాద్‌ తదితరులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వేలేరులో జాతీయ జెండాకు అవమానం



వేలేరు : రాష్ట్ర అవతరణ దినోత్సవంలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. తహసీల్దార్‌ కార్యాలయ ఆవరణలో ఆదివారం తహసీల్దార్‌ హెచ్‌.కోమి జాతీయజెండా ఎగురవేశారు. అప్పటికే అక్కడికి ఎస్సై డి.హరిత, అధికారులు వచ్చారు. తహసీల్దార్‌ జెండా ఎగురవేసి జాతీయ గీతాలాపన ప్రారంభించిన సమయంలో కొందరు పైకి చూసి విషయాన్ని గమనించారు. దీంతో పొరపాటును గమనించిన తహసీల్దార్‌ వెంటనే జాతీయ పతాకాన్ని కిందికి దించి దానిని సరిచేసి ఆవిష్కరించారు.

పచ్చదనానికి నోచని పల్లెప్రకృతి వనం

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన వైనం
- అస్తవ్యస్తంగా దర్శనమిస్తున్న మొక్కలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



పార్కులో మద్యం బాటిళ్లు



వాకింగ్‌ ట్రాక్‌లో మొలచిన పిచ్చిమొక్కలు



పార్కులో కోనో కార్పస్‌ మొక్కలు

నడికూడ : పచ్చదనం పెంచడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం గత బీఆర్‌ఎస్‌ ప్రభుత్వంలో గ్రామానికో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసింది. నాలుగేళ్ల క్రితం గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పల్లె ప్రకృతి వనాల్లో చాలా గ్రామాల్లో మొక్కలు ఏపుగా పెరిగి పచ్చదనం సంతరించుకుంది. కొన్నిచోట్ల గ్రామపంచాయతీ నిధుల ఆధారంగా పిల్లలు ఆడుకోవటానికి వీలుగా క్రీడా సామగ్రిని, కూర్చోవడానికి సిమెంట్‌ బెంచీలు కూడా ఏర్పాటు చేశారు. స్థానికులు ప్రతిరోజు సాయంత్రం ప్రకృతి వనాలకు వెళ్తూ ఆహ్లాదకర వాతావరణంలో కాసేపు గడుపుతూ మానసిక ఉల్లాసం కోసం వెళ్తుంటారు. కానీ గత కొన్ని రోజుల నుంచి అధికారుల, పాలకుల నిర్లక్ష్యంతో చాలా చోట్ల ఎండిన మొక్కలు, అస్తవ్యస్తంగా పెరిగిన మొక్కలు దర్శనమిస్తున్నాయి. మండల కేంద్రంలో విలేజ్‌ పార్క్‌ను ఎకరం స్థలంలో ఏర్పాటు చేసి, మండల కేంద్రానికి చెందిన కొక్కిరాల వేణుగోపాల్‌ సాయంతో పిల్లల ఆటసామగ్రి, ఇతరుల సహకారంతో సిమెంట్‌ బల్లలు సమాకూర్చి, పార్కు స్థలం చుట్టూ ఫెన్సింగ్‌ ఏర్పాటు చేసి మోడల్‌ విలేజ్‌ పార్క్‌గా తీర్చిదిద్దారు. వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చే వారు పార్కులో సేదతీరి ఈ పార్క్‌ను చూసి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పార్కులో పిల్లల ఆట సామగ్రిలో చాలా వరకు మరమ్మతులు చేయాల్సి ఉంది. పర్యావరణానికి ముప్పు ఉన్న కోనో కార్పస్‌ మొక్కలు ఉన్నాయి. ఈ మొక్కలను తొలగించి వాటి స్థానంలో వేరే మొక్కలను నాటాలి. కానీ అధికారుల నిర్వహణ నిర్లక్ష్యంతో పిల్లల ఆటవస్తువులు మూలకు పడ్డాయి. మందుబాబుల, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. అధికారులు, పాలకులు పార్కు పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలి



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్‌ విలేజ్‌ పార్క్‌ గత కొన్ని రోజుల నుంచి సంరక్షణ చర్యలు లేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మరింది. అధికారులు పార్క్‌ పునరుద్ధరణకు చర్యలు చేపట్టి పార్కులో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలి.

– గోనెల కోటేశ్వర్‌, బీజేపీ నాయకుడు, నడికూడ

అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు



షాపులో రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ

శాయంపేట : విత్తనాలను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు అమ్మితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి గంగా జమున విత్తన డీలర్లను హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలోని భాస్కర ఫర్టిలైజర్‌ షాపును ఆమె ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను, బిల్లు బుక్‌లను, లైసెన్సులను, విత్తనాలను, ఎరువులను పరిశీలించారు. స్టాకు బోర్డు, ధరల పట్టిక షాప్‌ముందు రైతులకు కనబడేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు యూఎస్‌ అగ్రిసీడ్‌ రకం యూఎస్‌ 7067 రకం విత్తనాల కొరకు పోటీ పడుతున్నారని పత్తిసాగులో మేలైన యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న బిజీ–2 హైబ్రిడ్‌ విత్తన రకాలన్నీ ఒకే రకం దిగుబడి ఇస్తాయని తెలిపారు. రైతులు ఒకే రకమైన విత్తనం కోసం పోటీ పడకుండా మార్కెట్‌లో లభ్యమైన అన్ని రకాల మేలైన విత్తనాలను వినియోగించవచ్చని సూచించారు. మండలంలోని ఏ విత్తన డీలర్‌ అయినా నిర్ణయించబడిన ఎమ్మార్పీ రూ.864 మించి తీసుకున్నట్లయితే వ్యవసాయ శాఖకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

సంక్రమణ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి



జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో బిలోరియా, ప్రశాంతిమోహన్‌, తదితరులు

న్యూశాయంపేట: ప్రజారోగ్య వ్యవస్థలో సంక్రమణ వ్యాధుల నియంత్రణ అత్యంత ప్రాధాన్యత అంశమని, ఆస్పత్రుల్లో పనిచేసే నర్సులు దీనిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ మైక్రో బయాలజిస్ట్‌ డాక్టర్‌ ఆర్సి బిలోరియా సూచించారు. హనుమకొండ ప్రశాంతి ఆస్పత్రిలో నర్సులకు శానిటేషన్‌, హైజీన్‌ అంశాలపై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం రోగుల సేవలో ఉండే నర్సులు ఒకరి నుంచి ఒకరికి సంక్రమించే వ్యాధుల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా శానిటైజేషన్‌ హైజీన్‌ విధానాలపై శాస్త్రీయ పద్ధతిలో నర్సులకు అవగాహన కల్పించారు. ఉమ్మడి వరంగల్‌ జిల్లా వ్యాప్తంగా పలు ఆస్పత్రుల్లోని 70 మంది నర్సులు శిక్షణకు హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రశాంతి ఆస్పత్రి మేనేజింగ్‌ డైరెక్టర్‌ ప్రశాంతిమోహన్‌, వైద్యులు కిరణ్‌కుమార్‌ హరిదాస్‌, పి.రమేష్‌, వైష్ణవి, కళాశంకర్‌, రాజేంద్రకుమార్‌, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం



విద్యార్థులకు నగదును అందజేస్తున్న కొండా ఆనందం కుటుంబ సభ్యులు

శాయంపేట : పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆదర్శ రైతు కొండా ఆనందం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆదివారం పెద్దకోడెపాక జెడ్పీఎస్‌ఎస్‌కు చెందిన తడుక అక్షయ, జక్కుల అభినయ్‌, చింతల అర్చనలకు రూ. 3,500 చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆనందం కుమారుడు కొండా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువు మనిషిని ఉన్నత స్థాయిలో నిలబెడుతుందని నాన్న అభిప్రాయ పడేవారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాసర్ల చంద్రమౌళి, అన్న వసంత అశోక్‌, యశోద, పావని, కవిత, కుమారస్వామి, శ్వేత, శ్రీధర్‌, మోహిని, రమేష్‌, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు ఫలించేలా ముందుకు..



పరకాల : మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి



ఎల్కతుర్తి : జీపీ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసిన ఎంపీడీఓ విజయ్‌కుమార్‌



ఆత్మకూరు : ఆవిర్భావ వేడుకల్లో ఎంపీపీ, ఎంపీటీసీలు

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

పరకాల: అమరుల త్యాగాలు ఫలించేలా ప్రత్యేక ప్రణాళికతో రాష్ట్రంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం ముందుగు సాగుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణంలో ఎమ్మెల్యే రేవూరి జెండా ఆవిష్కరించగా, మున్సిపల్‌ కార్యాలయ ఆవరణంలో, అమరధామంలో మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ సోదా అనిత రామకృష్ణ, కోర్టు ఆవరణలో న్యాయమూర్తి శాలిని లింగం, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ నారాయణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఆంజనేయులు జాతీయ జెండా ఎగురవేశారు.

ఎల్కతుర్తి: సీఐ కార్యాలయంలో సీఐ ప్రవీణ్‌కుమార్‌, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గోదారి రాజ్‌కుమార్‌, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మేకల స్వప్న, తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ జగత్‌సింగ్‌, ఎంపీడీఓ విజయ్‌కుమార్‌ జాతీయ జెండా ఎగురవేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు బుక్స్‌, పెన్నులు అందజేశారు. భీమదేవరపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ జక్కుల అనీత–రమేష్‌ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్‌ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్‌ ప్రవీణ్‌కుమార్‌, ముల్కనూర్‌ పోలీస్‌స్టేషన్‌ ఆవరణలో ఎస్సై సాయిబాబు, వంగరలో లో ఎస్సై వెంకటేశ్వర్లు, జాతీయ జెండా ఎగురవేశారు.

ఆత్మకూరు : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మార్క సుమలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సొసైటీ కార్యాలయంలో చైర్మన్‌ రవీందర్‌ గౌడ్‌ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో వైస్‌ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు భాగ్య, రమేష్‌, వాసు, రవి, అంకూస్‌, పాల్గొన్నారు.

నడికూడ: తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ గుండాల నాగరాజు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ మచ్చ అనసూర్య జెండాను ఎగరవేశారు.

ధర్మసాగర్‌: తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ బి సదానందం, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ నిమ్మ కవిత, పోలీస్‌స్టేషన్లో సీఐ మహేందర్‌, పీహెచ్‌సీలో డాక్టర్‌ గోపీనాథ్‌, మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు గుర్రపు ప్రసాద్‌ జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కమలాపూర్‌: తహసీల్దార్‌ కార్యాలయంలో ఇన్‌చార్జ్‌ తహసీల్దార్‌ శోభారాణి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ తడక రాణిశ్రీకాంత్‌, పోలీస్‌ స్టేషన్‌లో సీఐ హరికృష్ణ, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

శాయంపేట : తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ సుభాషిణి, పోలీస్‌ స్టేషన్‌లో ఎస్సై ప్రమోద్‌ కుమార్‌, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ తిరుపతిరెడ్డి, పాఠశాలల్లో హెచ్‌ఎంలు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

దామెర: మండల కేంద్రంలో కాంగ్రెస్‌ సీనియర్‌ నాయకుడు బిల్లా రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు దుర్శెట్టి భిక్షపతి జెండా ఆవిష్కరించారు. అనంతరం బిల్లా రమణారెడ్డి కేక్‌ కట్‌చేసి, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించి నినాదాలు చేశారు. కార్యక్రమంలో పోల్సాని అనిల్‌ రెడ్డి, సదిరం పోశాలు, ప్రవీణ్‌, దామెర రమేష్‌, జల్సా రాజు, రజినీకర్‌ పాల్గొన్నారు. తహసీల్దార్‌ కార్యాలయంలో తహసీల్దార్‌ జ్యోతివర లక్ష్మీదేవి, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ శంకర్‌, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై అశోక్‌ జాతీయ పతాకాన్ని ఆవిష్కంచారు. బీఆర్‌ఎస్‌మండల అధ్యక్షుడు రాము కేక్‌ కట్‌ చేశారు. ఎంపీపీ శంకర్‌, జెడ్పీటీసీ కృష్ణమూర్తి, వైస్‌ ఎంపీపీ ఎండీ.జాకర్‌అలీ, ఎంపీటీసీ కృపాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఐనవోలు: ఎంపీడీఓ ఆఫీసులో ఎంపీపీ మధుమతి జెండా ఆవిష్కరించారు. మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌, కాంగ్రెస్‌ పార్టీల ఆధ్వర్యంలో జా తీయ జెండా ఆవిష్కరించారు. జెడ్పీవైస్‌ చైర్మన్‌ గ జ్జెల శ్రీరాములు, తహసీల్దార్‌ విక్రమ్‌కుమార్‌, అధికారులు, పార్టీల నాయకులు పాల్గొన్నారు.



నడికూడ : ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ



ధర్మసాగర్‌ : జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ



కమలాపూర్‌లో..



శాయంపేట : పోలీస్‌ స్టేషన్‌లో..



దామెర : పండ్లు పంపిణీ చేస్తున్న రమణారెడ్డి



జెండావిష్కరిస్తున్న ఎంపీపీ మార్నేని మధుమతి

సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం



ఎల్కతుర్తి : సోనియాగాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న కాంగ్రెస్‌ నాయకులు



కమలాపూర్‌లో..



వేలేరులో..

ఎల్కతుర్తి/కమలాపూర్‌/వేలేరు : ఎల్కతుర్తి, కమలాపూర్‌, వేలేరు దల కేంద్రాలతో పాటు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని బస్టాండ్‌ సమీపంలో, మండలంలోని ఆయా గ్రామల్లో కాంగ్రెస్‌ నాయకులు ఏఐసీసీ నేత సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌ నాయకులు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత సోనియాగాంధీకే దక్కిందన్నారు. కాంగ్రెస్‌ నాయకులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వేదికపై ఉపాధ్యాయులతో విద్యార్థులు

దామెర: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. 2003–04 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులు 20 ఏళ్ల తరువాత మండలంలోని దుర్గంపేట్‌ సమీపంలోని ఎన్‌ఎస్‌ఆర్‌ కన్వెన్షన్‌ హాల్‌లో కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో నాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎల్లయ్య, కంటెయ్య, రమేష్‌, సాంబయ్య పరిపూర్ణ చారి, రాజేంద్రప్రసాద్‌, ఆర్గనైజింగ్‌ కమిటీ సభ్యులు సోనబోయిన రాజు, రమేష్‌, రాజేందర్‌, నాగబెల్లి దివ్య, ఇటుకాల సంధ్యారాణి, పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి



ఎమ్మెల్యే నాగరాజు దిష్టిబొమ్మ దహనం చేస్తున్న స్వేరోస్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు

ఐనవోలు: డాక్టర్‌ ఆర్‌ఎస్‌ ప్రవీణ్‌ కుమార్‌పై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్‌ నాగరాజు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని స్వేరోస్‌ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మంద శ్యామ్‌ డిమాండ్‌ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని నంది సెంటర్‌ వద్ద స్వేరోస్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు ఎమ్మెల్యే నాగరాజు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్యామ్‌ మాట్లాడుతూ వేలాది మంది యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తున్న ఆర్‌ఎస్‌ ప్రవీణ్‌ కుమార్‌ గొప్పతనాన్ని కేఆర్‌ నాగరాజు ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ పార్టీ, స్వేరోస్‌ నాయకులు కుమార్‌, అశోక్‌, వంశీ, చందు, జయరాజ్‌, మహేష్‌, రాజు, వెంకట్‌ రమణ, నాగరాజు, వెంకటస్వామి, చక్రి, శ్రీనివాస్‌, మనోజ్‌కుమార్‌, ప్రసాద్‌, సిద్దు తదితరులు ఉన్నారు.

విరమణ ఉద్యోగానికే.. సమాజ సేవకు కాదు

హన్మకొండ: ఉద్యోగ విరమణ అనేది ఉద్యోగానికి మాత్రమేనని సమాజ సేవకు కాదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ అన్నారు. హనుమకొండ శ్యామల దుర్గాదాస్‌ కాలనీలోని శ్యామల గార్డెన్స్‌లో హిందుస్తాన్‌ పెట్రోలియం కార్పొరేషన్‌లో చీఫ్‌ అడ్మిన్‌ అధికారి బీమగాని యాదగిరి గౌడ్‌ ఉద్యోగ విరమణ సన్మాన అభినందన సభ ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రవికృష్ణ మాట్లాడుతూ యాదగిరి గౌడ్‌సామాన్య కుటుంబంలో జన్మించి కష్టపడి చదివి అంచెలంచెలుగా ఎదిగారని ప్రశంసించారు. 32 ఏళ్లపాటు విధులు నిర్వర్తించి అధికారుల మన్ననలు చూరగొన్నారని చెప్పారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన యాదగిరిగౌడ్‌ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ కోఆర్డినేటర్‌ కత్తి వెంకటస్వామి, అడిషనల్‌ ఎస్పీ సదానందం, ఆయా సంఘాల నాయకులు బీమగాని సౌజన్య గౌడ్‌, బాబు యాదవ్‌, సుధాకర్‌, జనార్ధన్‌ గౌడ్‌ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమం ఉన్నతమైనది



పదవీవిరమణ చేసిన బానోతు బాలుకు ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రొఫెసర్‌ బాబురావు

హన్మకొండ కల్చరల్‌: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను వరంగల్‌ హంటర్‌రోడ్డులోని జానపద గిరిజన విజ్ఞానపీఠంలో ప్రొఫెసర్‌ బాబురావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరించి అనంతరం పీఠాధిపతి ప్రొఫెసర్‌ భూక్య బాబురావు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం అత్యున్నతమైనదని, ముందు తరాల వారికి తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలియాల్సి అవసరం ఉందని గుర్తుచేశారు. ఈ సందర్భంగా పీఠం సిబ్బందిని సన్మానించారు. వరంగల్‌ తెలుగు విశ్వవిద్యాలయ జానపద గిరిజన విజ్ఞానపీఠంలో స్వీపర్‌గా విధులు నిర్వర్తించి పదవీవిరమణ చేసిన బానోతు బాలుకు భూక్య బాబురావు రూ.4 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్‌ ప్రొఫెసర్లు డాక్టర్‌ శ్రీమంతుల దామోదర్‌, డాక్టర్‌ చూరేపల్లి రవికుమార్‌, డాక్టర్‌ బాసని సురేష్‌, అబ్బు గోపాల్‌రెడ్డి, టెక్నికల్‌ అసిస్టెంట్‌ డాక్టర్‌ గంపా సతీష్‌, పరావస్తు విజయలక్ష్మి, సునంద, ఆంజనేయులు, అశోక్‌, కస్తూరిబాయి, సులోచన, మధు, మోహన్‌, విద్యార్థి నాయకులు డాక్టర్‌ రమేష్‌, ఎం.వెంకట్‌, పి.సతీష్‌, నోముల రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.